
# అశ్వారావుపేటలో 'విష' వలయం

- కాసుల వేటలో సామాన్యుడి ప్రాణం బలి
- నరకానికి కేరాఫ్ అడ్రస్ ఏ ఎస్ ఆర్ కాలనీ,అశ్వారావుపేట
- ఊపిరి పీల్చితే మృత్యువు వెనాడుతోంది
- రసాయనాల హోమం, బూడిదమయమైన పచ్చని పొలాలు
- వ్యవసాయంపై ఫ్యాక్టరీ ప్రభావం పంటలు నాశనం అవుతున్న తీరు
- విషతుల్యమైన భూగర్భ జలాలు, తాగితే రోగం ముట్టుకుంటే శాపం
- మౌనముద్రలో అధికారులు, కాసుల కక్కుర్తికి సామాన్యుడి ప్రాణం బలి
- మూగజీవాల ఆర్తనాదం,విషపు మడుగులుగా మారిన చెరువులు
- ఆకాశమే హద్దుగా విషవాయువుల నిలయం,కంపు కొడుతున్న అశ్వారావుపేట
- పేపర్ బోర్డు యాజమాన్యం మొండివైఖరి,ప్రజల ప్రాణాలతో
- చెలగాటమాడితే ఖబడ్దార్ అంటున్న పేట ప్రజలు




















నవతరం ప్రతినిధి:ఖమ్మం భద్రాద్రి

అభివృద్ధి పేరుతో వెలిసిన పరిశ్రమలు ఇప్పుడు అశ్వారావుపేట మున్సిపాలిటీ ప్రజల పాలిట యమపాశాలుగా మారుతున్నాయి. జంగారెడ్డిగూడెం రోడ్డులోని శ్రీ లక్ష్మీతులసి అగ్రో పేపర్ బోర్డ్ ఫ్యాక్టరీ వెదజల్లుతున్న కాలుష్యం ఒక ప్రాంతాన్నే కాదు అశ్వరావుపేట సిటీనే శ్మశానవాటికగా మారుస్తోంది. కేవలం గాలి కాలుష్యమే కాదు.. ఇక్కడి నీరు, భూమి, చివరికి పక్ష్యాధులు కూడా ఈ విషరక్కసి కోరల్లో చిక్కుకుని విలవిలలాడుతున్నాయి.

**1. మృత్యుఘోష వినిపిస్తున్న ఏ ఎస్ ఆర్ కాలనీ**

ఫ్యాక్టరీ నుండి వెలువడే బూడిద, నల్లటి పొగ కారణంగా పేపర్ బోర్డు ముందున్న ఏ ఎస్ ఆర్ కాలనీ వాసులు ఊపిరి పీల్చుకోవడానికే భయపడుతున్నారు. చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకు ప్రతి ఇంట్లోనూ ఎవరో ఒకరు శ్వాసకోశ వ్యాధులతో కొట్టుమిట్టాడుతున్నారు. ఇప్పటికే ఈ కాలనీలో క్యాన్సర్ మహమ్మారి అడుగుపెట్టిందని, ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని స్థానికులు కన్నీరుమున్నీరవుతున్నారు.

**2. భూగర్భ జలం 'విషతుల్యం'.. తాగునీటిలో రసాయనాల విందు!**

ఫ్యాక్టరీ నుండి బయటకు వదులుతున్న రసాయన వ్యర్థాలు భూమిలోకి ఇంకిపోవడంతో అశ్వారావుపేట పరిసరాల్లోని భూగర్భ జలాలు పూర్తిగా విషతుల్యమయ్యాయి. చేతి పంపులు, బావుల్లోని నీరు తాగితే చాలు చర్మవ్యాధులు, కడుపులో గడ్డలు ఏర్పడుతున్నాయని బాధితులు ఆరోపిస్తున్నారు. స్వచ్ఛమైన నీటి స్థానంలో ఇప్పుడు విష రసాయనాలు ప్రవహిస్తున్నాయి.

**3. 'విష'పు వాసనలతో ఉక్కిరిబిక్కిరి**

పగలు, రాత్రి అనే తేడా లేకుండా ఫ్యాక్టరీ నుండి వెలువడే భయంకరమైన దుర్వాసనతో ప్రజలు ఇళ్లలో ఉండలేకపోతున్నారు. ఈ విషవాయువుల ప్రభావంతో ప్రజలు నిరంతరం తలపోటు, వికారం వంటి సమస్యలతో సతమతమవుతున్నారు. ఎ నిబంధనలను తుంగలో తొక్కి యాజమాన్యం చేస్తున్న ఈ ఆగడాలకు అడ్డూఅదుపూ లేకుండా పోయింది.

**4. ఎండిపోతున్న పంట చేలు.. రైతు కన్నీరు!**

ఫ్యాక్టరీ నుండి వెలువడే విషపూరిత బూడిద పంట పొలాల మీద పేరుకుపోవడంతో పంటలు పండక రైతులు దివాలా తీస్తున్నారు. ఆకుకూరలు, కూరగాయలు రంగు మారిపోవడమే కాకుండా, తింటే రోగాలొచ్చే పరిస్థితి నెలకొంది. పచ్చని పొలాలు ఇప్పుడు విషపు బూడిదతో తెల్లగా మారుతున్నాయి.

**5. మూగజీవాల మృత్యుబాట.. చెరువులే విషపు మడుగులు!**

పరిశ్రమల వ్యర్థాలు నేరుగా స్థానిక కాలువలు, చెరువుల్లోకి చేరుతున్నాయి. ఈ విషపూరితమైన నీటిని తాగిన పశువులు అకాల మరణం చెందుతున్నాయి. పశువుల శరీరాల్లో వింత వ్యాధులు కనిపిస్తుండటంతో పాడి రైతులు ఆందోళనలో ఉన్నారు. నీటిలోని చేపలు, ఇతర జీవరాశులు ఇప్పటికే అంతరించిపోయాయి.

**6. అధికారుల నిర్లక్ష్యం.. కాసుల కక్కుర్తికి సామాన్యుడు బలి?**

ఇంత జరుగుతున్నా మున్సిపల్ అధికారులు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వెనుక ఉన్న మర్మ మేంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఎన్నిసార్లు విన్నవించినా తనిఖీలు చేయడం లేదని, యాజమాన్యం ఇచ్చే 'మామూళ్ల' మత్తులో అధికారులు జోగుతున్నారని బహిరంగంగానే విమర్శలు వినిపిస్తున్నాయి.

**7. తక్షణమే ఫ్యాక్టరీని మూసివేయాలి: ప్రజల డిమాండ్**

మా ప్రాణాలు పోకముందే ఈ విషపు ఫ్యాక్టరీని అశ్వారావుపేట పొలిమేరల దాకా తరలించాలని లేదా శాశ్వతంగా మూసివేయాలని అదే కాలనీకి చెందిన ఎస్ రామాంజనేయులు, డి వెంకన్నలు అశ్వరావుపేట మున్సిపాలిటీ కమిషనర్కు వినతి పత్రం అందజేసి బాధితులు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో కలెక్టరేట్ ముట్టడికి, పెద్ద ఎత్తున ఆందోళనలకు సిద్ధమని ఏ ఎస్ ఆర్ కాలనీ వాసులు హెచ్చరిస్తున్నారు.

జిల్లా కలెక్టర్ వారు స్పందించి, విచారించి మున్సిపల్ కమిషనర్, అశ్వారావుపేట వారి ద్వారా ప్రజలను కాపాడాలని కోరుతున్నారు.

# టెక్కలి రాజకీయాలలో.. ప్రత్యామ్నాయ నాయకుడు


- నిత్యం ప్రజలతో మమేకం
- అన్ని సామాజిక వర్గాల అభిమానంతో.. అందరివాడుగా రాణింపు
- ప్రజా సమస్యలపై సామాజిక స్పృహతో స్పందించే గుణం
- సామాజిక సేవా కార్యక్రమాలలో ముందంజ
- అందరికీ అందుబాటులో సేవలు అందించే ప్రజా సేవకుడుగా గుర్తింపు
- 2029 ఎన్నికల్లో ప్రజా ప్రతినిధిగా పోటీ చేయమంటూ.. టెక్కలి ప్రజలు ఒత్తిడి ప్రజల ఆకాంక్షమేర..
- ప్రజా సేవకు అంకిత మౌత మంటున్న గద్దిబోయిన గుర్నాథ్ యాదవ్



టెక్కలి, నవతరం: రాజకీయాలలో యువత భాగస్వాదమ్యం సమాజ భవిష్యత్తును, ప్రజాస్వామ్యం బలాన్ని నిర్ణయించే కీలక అంశం. అయితే సామాజిక స్పృహ కలిగిన వ్యక్తులు రాజకీయాల్లోకి రావడం, ని సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి పాటుపడడానికి అవసరమైన ప్రజాస్వామ్య ప్రక్రియ. నేటి యువత రాజకీయాల్లో అవినీతిరహిత పాలన, ఉపాధి అవకాశాలు, నాణ్యమైన విద్య, మరియు పారదర్శకత ను ఆంకాంక్షిస్తుంది. పాత తరం రాజకీయాలకు భిన్నంగా, వారసత్వ రాజకీయాలు లేని మెరుగైన నాయకత్వాన్ని, సామాజిక బాధ్యతను, మరియు తమ అభిప్రాయాలకు విలువ ఇచ్చే వ్యవస్థను వారు కోరుకుంటున్నారు. ఇటువంటి నేపథ్యంలో విద్యావంతులు, సామాజిక స్పృహ కలిగిన వారు రాజకీయ అరంగేట్రం చేస్తున్నారు. ముఖ్యంగా ఆ రాజకీయ చైతన్యం ఎక్కువగా ఉన్న టెక్కలి నియోజకవర్గం లో ఓటు బ్యాంకు పరంగా గణనీయంగా ఉన్న యాదవ సామాజిక వర్గం వచ్చే ఎన్నికల్లో ఏ రాజకీయ పార్టీ తమకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పిస్తుందో నన్న ఆలోచనకు వచ్చినట్లు తెలుస్తోంది. సుదీర్ఘకాలం నుంచి యాదవ సామాజిక వర్గానికి అసెంబ్లీ టికెట్లతో పాటు ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వడంలో కాంగ్రెస్ పార్టీ, తర్వాత వైఎస్సార్ సీపీ తగిన ప్రాధాన్యత కల్పించాయి. తెలుగుదేశం పార్టీ మాత్రం శ్రీకాకుళం జిల్లాలో ఇంతవరకు ఏ అసెంబ్లీ స్థానం నుంచి కూడా అభ్యర్థిగా అవకాశం ఇవ్వలేదన్న విమర్శలు లేకపోలేదు. యాదవుల్లో ఉన్న అనైక్యత వల్ల .. యాదవులకు శ్రీకాకుళం జిల్లాలో కీలక పదవులు ఇవ్వకపోయినప్పటికీ, తెలుగుదేశం పార్టీ విజయానికి సహకరిస్తూ వస్తున్నారు. అయితే ఈసారి యాదవుల్లో రాజకీయ చైతన్యం బాగా పెరిగింది. జిల్లాలో ప్రధాన సామాజిక వర్గాలలో నాలుగో ప్రాధాన్యత సామాజిక వర్గమైన యాదవులు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు అసెంబ్లీ స్థానాలలో తమకు ఎవరు గుర్తిస్తారో, వారి విజయంలో భాగస్వామ్యం అవుతామంటూ .. ఇటీవల పలు వేదికల ద్వారా తమ అభిప్రాయాన్ని ఘంటా పదంగా చెబుతున్నారు. ఈ నేపథ్యంలో భారత కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం లో పనిచేస్తూ, ఉద్యోగ సేవలు అందిస్తున్న గద్దిబోయిన గురునాథ్ యాదవ్ నాడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి యువత రాజకీయాల్లోకి రావాలంటూ ఇచ్చిన పిలుపుమేర.. తన ఉద్యోగానికి రాజీనామా చేసి తొలుత కాంగ్రెస్ పార్టీలో రాజకీయ అరంగేట్రం చేశారు. టెక్కలిలో నివాసం ఉంటున్న గురునాథ్ యాదవ్ మంచి సామాజిక స్పృహ కలిగిన వ్యక్తిత్వం కలిగి ఉండడమే కాక వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతూ.. స్థానిక యువతకు మరింత దగ్గరయ్యారు. అంతేకాక నిరుద్యోగ యువతకు మిలటరీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ తదితర దళాల లో ఉద్యోగ అవకాశాలు పొందేందుకు, వారికి తగ్గ శిక్షణ ఉచితంగానే ఇస్తూ, ఎంతోమందికి ఆదర్శంగా గుర్నాథ్ యాదవ్ నిలిచారు. తన రాజకీయ గాడ్ ఫాదర్ లు ధర్మాన ప్రసాదరావు, ధర్మాన కృష్ణ దాస్ ఆశీస్సులతో క్షేత్రస్థాయిలో నాడు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేశారు. తరువాత వైఎస్ఆర్సిపి ఆవిర్భావంతో ఆ పార్టీలో క్రియాశీలకంగా పాత్ర పోషిస్తూ.. టెక్కలి నియోజకవర్గం లో ఒక నాయకుడిగా ఆయన ఎదిగారు. ఒక దశలో టెక్కలి జడ్పిటిసి స్థానానికి ఆయన సతీమణి పోటీ చేసేందుకు సిద్ధమైనప్పటికీ, దువ్వాడ వాణి తనకు ఒక అవకాశం ఇస్తే , మరొకసారి మీకు తగ్గ గౌరవం ఇస్తామంటూ, ఒత్తిడి చేయడంతో పాటు అధిష్టానం మాటకు కట్టుబడి వెనక్కి తగ్గవలసి వచ్చింది. అయినప్పటికీ వైయస్సార్సీపి ప్రభుత్వం లో ఎటువంటి పదవులు లేకపోయినా గాని పార్టీని నమ్ముకుని, సొంత డబ్బులతో .. నిరంతరం ప్రజలతో మమేకమవుతూ, వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ.. ప్రజల మనిషిగా గురునాథ్ యాదవ్ గుర్తింపు పొందారు. ప్రస్తుతం వైయస్సార్సీపి బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. ఇంకోపక్క అఖిల భారత యాదవ మహాసభ ( అహిర్ ) రాష్ట్ర అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. యాదవ సామాజిక వర్గంలో నమ్మకమైన నాయకత్వం వహిస్తూ, మరోపక్క కుల మతాలకు అతీతంగా అందరివాడిగా టెక్కలి రాజకీయాల్లో ఆయన రాణిస్తున్నారు. వైయస్సార్సీపి కార్యక్రమాలలో పాల్గొనడమే కాక వివిధ ప్రజా సమస్యలపై క్షేత్రస్థాయిలో రాజీలేని పోరా...

# గడువు తీరిన శీతల పానీయాలు.. పసికందుల ప్రాణాలతో చెలగాటం

- కూల్ డ్రింక్స్ తాగి ఇద్దరు చిన్నారులకు తీవ్ర అస్వస్థత
- వాంతులు, విరేచనాలతో అస్తవ్యస్తం
- ప్రస్తుతం చిన్నారులు మృత్యువుతో పోరాడుతున్నారు
- ఫుడ్ సేఫ్టీ అధికారులు కన్నెత్తి చూడకపోవడం పై సర్వత్రా విమర్శలు



(నవతరం ప్రతినిధి): ఖమ్మం భద్రాద్రి జిల్లా

నిబంధనలు గాలికి వదిలేసిన వ్యాపారుల నిర్లక్ష్యం ఇద్దరు పసిప్రాణాలను ప్రమాదంలోకి నెట్టింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట మండలం,ఊట్లపల్లి గ్రామంలో సోమవారం ఒక విషాదకర ఘటన చోటుచేసుకుంది. గడువు ముగిసిన కూల్ డ్రింక్స్ విక్రయించడం వల్ల ఇద్దరు చిన్నారులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు.

**ఘటన వివరాలు: ఊట్లపల్లి**

గ్రామానికి చెందిన రెండేళ్లు,నాలుగేళ్ల వయసున్న ఇద్దరు చిన్నారులు స్థానిక దుకాణంలో కొనుగోలు చేసిన కూల్ డ్రింక్స్ తాగారు. అయితే, ఆ పానీయాలు తాగి తాగగానే చిన్నారులకు తీవ్రమైన వాంతులు, విరోచనాలు ప్రారంభమయ్యాయి. నిముషాల వ్యవధిలోనే వారు అపస్మారక స్థితికి చేరుకోవడంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం చిన్నారులు మృత్యువుతో పోరాడుతున్నారు.

**లాభాపేక్షే పరమావధిగా.. ప్రాణాలతో వ్యాపారం!**

సాధారణంగా కూల్ డ్రింక్స్ బాటిల్స్ మీద తయారీ తేదీ నుండి నిర్దిష్ట కాలం వరకే వాడాలనే గడువు ఉంటుంది. కానీ, ఊట్లపల్లి ఘటనలో విక్రయించిన పానీయాలు గడువు ముగిసినవి కావడమే ఈ అనర్థానికి ప్రధాన కారణమని తెలుస్తోంది.

గడువు తీరిన పానీయాల్లోని రసాయనాలు కాలక్రమేణా విషతుల్యంగా మారుతాయి. పసిపిల్లల రోగనిరోధక శక్తి తక్కువగా ఉండటంతో అది నేరుగా వారి కాలేయం, జీర్ణ వ్యవస్థపై ప్రభావం చూపింది. **పర్యవేక్షణ లోపం:** మారుమూల గ్రామాల్లోని కిరాణా షాపుల్లో పాత స్టాక్ను అలాగే ఉంచి విక్రయిస్తున్నా, ఫుడ్ సేఫ్టీ అధికారులు కన్నెత్తి చూడకపోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. **బాధిత తల్లిదండ్రుల ఆవేదన:** "కేవలం కొన్ని రూపాయల లాభం కోసం మా పిల్లల ప్రాణాలతో ఆడుకుంటారా?" అంటూ చిన్నారుల తల్లిదండ్రులు కన్నీరుమున్నీ రవుతున్నారు. శీతల పానీయాలు కొనేముందు ప్రజలు తప్పనిసరిగా బాటిల్ మీద ఉన్న ఎక్స్పైరీ డేట్ ను తనిఖీ చేయాలి. ముఖ్యంగా చిన్నారులకు ఇచ్చే ఆహార పదార్థాల విషయంలో అజాగ్రత్త వద్దు. దుకాణదారులు కూడా గడువు ముగిసిన సరుకులను వెనక్కి పంపాలే తప్ప, అమాయక గ్రామీణ ప్రజలకు అంటగట్టి వారి ప్రాణాలతో చ . **డిమాండ్:** ఈ ఘటనపై జిల్లా యంత్రాంగం తక్షణమే స్పందించి, ఊట్లపల్లితో పాటు మండలంలోని అన్ని దుకాణాల్లో తనిఖీలు చేపట్టాలి. గడువు తీరిన పానీయాలు అమ్ముతున్న వ్యాపారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ప్రజలు కోరుతున్నారు

## తెలుగు రాష్ట్రాల్లో పీజీ మెడికల్ సీట్ల భర్తీ

### కౌన్సెలింగ్ పొడిగింపుపై సుప్రీంకోర్టు విచారణ

న్యూఢిల్లీ,మార్చి23 :తెలుగు రాష్ట్రాల్లో పీజీ మెడికల్ సీట్ల భర్తీ కౌన్సెలింగ్ పొడిగింపుపై సుప్రీంకోర్టులో సోమవారం విచారణ జరిగింది. తెలుగు రాష్ట్రాల్లో కౌన్సెలింగ్ పొడిగింపునకు సంబంధించి అనుమతి ఇవ్వకపోవడంపై వివరణ ఇవ్వాలని మెడికల్ కమిషన్కు సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసింది. విద్యార్థులు పీజీ కోర్సుల్లో చేరేందుకు సిద్దంగా ఉన్నారని, సీట్లు వృథా కాకుండా చూడాలని సుప్రీంకోర్టు ధర్మాసనం సూచించింది. సీట్ల భర్తీ కౌన్సెలింగ్ పొడిగింపు అంశంపై విచారణను మంగళవారానికి వాయిదా వేసింది. ఖాళీగా ఉన్న మెడికల్ పీజీ సీట్ల భర్తీ వ్యవహారంపై వైద్య విద్య కళాశాల యాజమాన్యాలు ఇటీవల సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. ఫిబ్రవరి 28వ తేదీతో కౌన్సెలింగ్ ముగిసిందని, అయితే ఆ తేదీకి ఆంధ్రప్రదేశ్లో 246 సీట్లు, తెలంగాణలో 377 పీజీ సీట్లు భర్తీ కాలేదని న్యాయస్థానం దృష్టికి కాలేజీ యాజమాన్యాలు తీసుకువచ్చాయి. వీటిలో ఏపీలో సుమారు 45 కన్వీనర్ కోటా సీట్లు కూడా ఉన్నాయని జస్టిస్ పీఎస్ నర్సింహ, జస్టిస్ అలోక్ అరాథే ధర్మాసనం దృష్టికి యాజమాన్యాల తరపు న్యాయవాదులు తీసుకువచ్చారు. కాలేజీల్లో చేరేందుకు విద్యార్థులు సిద్ధంగా ఉన్నారని, కానీ గడువు ముగియడంతో కౌన్సెలింగ్ ముగించారని యాజమాన్యాలు ప్రస్తావించాయి. గడువు పెంచాలని ఫిబ్రవరి 28వ తేదీకి ముందే జాతీయ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ)కి సంబంధిత యూనివర్సిటీలు, కాలేజీలు విజ్ఞప్తి చేశాయి. యాజమాన్యాలు విజ్ఞప్తి చేసినా ఎన్ఎంసీ నుంచి ఎలాంటి సమాధానమూ రాలేదని కోర్టుకు న్యాయవాదులు చెప్పారు.

